

కుర్మిద్దలో పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతున్న నాయకులు

# బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి



ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా పులిగోనిపల్లితండాలో ప్రచారం చేస్తున్న కార్పొరేషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి

- రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్
- జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ప్రచారం

ఆమనగల్లు, నవంబర్ 1 : బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి ఎన్నికల ఇన్‌చార్జి గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పులిగోనిపల్లితండా, సీతారాంనగర్ తండాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గోళి శ్రీనివాస్‌రెడ్డి ఇంటింటి తిరుగుతూ బీఆఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని మోసపోతే మరో మారు గోస పడుతామని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి ప్రగతి, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన కొనియాడారు. వారంటి లేని కాంగ్రెస్ గ్యారెంటీ అంటూ 6 హమీలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, బీజేపీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దన్నుకునే ప్రయత్నం చేస్తుందని ఈ రెండు పార్టీలను నమ్మితే మన మోసపోయినట్లేనన్నారు. అందుకే ప్రజలు అభివృద్ధి కోసం పనిచేసే బీఆర్ఎస్‌కు అండగా నిలిచి మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు, రైతుబంధు సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ, ఎంపీటీసీలు దోనాదుల కుమార్, సరిత, సీతారాంనగర్‌తండా సర్పంచ్ లక్ష్మణ్, ఏఎంసీ డైరెక్టర్ రమేశ్‌నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనునాయక్, గండికోట శంకర్, పరమేశ్, వెంకటయ్య, కల్యాణ్‌నాయక్, రైసల్‌నాయక్ త దితరులు పాల్గొన్నారు.

## జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలి

ఆమనగల్లు, నవంబర్ 1 : నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ [illegible] ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి పల్లె, ప్రతి తండా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నించారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారాని రాబోయే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఎనుమల్ల రమేశ్, బీఆర్ఎస్ నాయకులు జంతుక కిరణ్, సైదులు, నాగిళ్ల జగన్, పులికంటి మైసయ్య, కొమ్ము వెంకటయ్య, వస్పుల రంజిత్, జంతుక రాములు, వగ్గు మల్లేశ్, గుజ్జరి గోపి, మత్తయ్య, ఈర్లపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న సయ్యద్ ఖలీల్

## బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుందాం

కల్వకుర్తిరూరల్, నవంబర్ 1: కల్వకుర్తి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కల్వకుర్తి ఏఎంసీ చైర్మన్ విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. బుధవారం మండలంలోని కుర్మిద్ద, వెంకటాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పర్యటించి పార్టీ నాయకులతో సమావేశమై అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామగ్రామాన పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రావు, నాయకులు మల్లేశ్, శ్రీనివాస్‌గౌడ్, భీముడు, విజయ్‌భాస్కర్, భాస్కర్, నరేందర్, యాదయ్య, సర్పంచులు, నాయకులు తదితరులు ఉన్నారు.


## సమాజ సేవలో భాగస్వాములు కావాలి



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్

కడ్తాల్, నవంబర్ 1 : సమాజసేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన కాసోజు లక్ష్మణాచారి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రాధాకృష్ణ ట్రస్టు తరపున జెడ్పీటీసీ రూ.5 వేలు, సర్పంచ్ వ్యక్తిగతంగా రూ.4 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల, గ్రామాధ్యక్షులు వీరయ్య, నర్సింహ, యువజన సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ రాఘవేందర్, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, రామచంద్రయ్య, నాయకులు అంజి, జంగయ్య, లించారి, సుదర్శన్‌చారి, భానుచారి తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



వెల్జాల్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ

తలకొండపల్లి, నవంబర్ 1: తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని 30రోజులు కష్టపడి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను గెలిపించుకోవాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండలంలోని వెల్జాల్‌లో బుధవారం బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయాలని ఆయన నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు రహమాన్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రవి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, వార్డు సభ్యులు యాదయ్య, విజయ్‌కుమార్, శ్రీరాం, జంగయ్య, నరేందర్ గౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి, అభిలాష్, సంపత్, అంజి, కృష్ణయ్య ఉ్గన్నారు.

# కొనసాగుతున్న చేరికల పర్వం

- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు



కాంగ్రెస్ నేత పాండునాయక్‌కు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, నవంబర్ 1 : మండలంలోని మైసిగండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రమావత్ పాండునాయక్ పార్టీకి గుడ్‌బై చెప్పాడు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ సక్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పాండునాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోవాలని గిరిజనులకు ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట చినావత్ చందులాల్, చినావత్ ప్రవీణ్, శివ తదితరులు పార్టీలో చేరారు.

### ముద్విన్‌లో చేరికలు...

ముద్విన్ గ్రామంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన ఈర్లపల్లి శ్రీను, కృష్ణయ్య, నారంజీ యాదయ్య, నర్సింహ, వెంకటేశ్, గంటి యాదయ్య, నవీన్, కుమ్మరి యాదయ్య, రాములు, బుచ్చయ్య, కృష్ణయ్య, సల్మాన్, అభిలాశ్, ప్రశాంత్, ప్రకాశ్, శివ, స్వామితో మరో 30 మంది కార్యకర్తలు బుధవారం జెడ్పీటీసీ దశరథ్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పారు. అంతకుముందు గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య, ఉప సర్పంచ్ వినోద్, రైతుబంధు మండలాధ్యక్షుడు వీరయ్య, పార్టీ అధ్యక్షుడు రాజు, పీఏసీసీఎస్ డైరెక్టర్లు వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, నాయకులు రాఘవరెడ్డి, పర్వతాలు, శ్రీను, మహేందర్, మహేశ్, చింటూ, పరశురాం, వీరయ్య, లక్ష్మయ్య, పెద్దయ్య, శంకరయ్య, సతీశ్, సత్తయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### రావిచేడ్ కాంగ్రెస్ నేత

మండలంలోని రావిచేడ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొల్లపల్లి రవి, ఎంపీటీసీ గోపాల్, ఉపసర్పంచ్ వెంకటేశ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రమేశ్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరాడు. ఆయనకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసి జైపాల్‌యాదవ్‌ను గెలిపించుకుందామని నాయకులు పిలుపునిచ్చారు. కా ర్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వసంత, రైతుబంధు సమితి గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ, వార్డు సభ్యులు పవన్, మల్లేశ్, లిం గం, బాలరాజు, శ్రీశైలం, రాజు, యాదయ్య, రవి, నర్సింహా, జంగయ్య, రమేశ్, సాయికుమార్, నరేశ్, మహేశ్, వెంకటేశ్, వంశీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### కల్వకుర్తిలో కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి, నవంబర్ 1: కల్వకుర్తి మున్సిపాలిటీ 4వ వార్డు రాంనగర్ తం డాకు చెందిన పలువురు కాంగ్రెస్ నా యకులు, కార్యకర్తలు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం సమక్ష్యంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారి మెడలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మనోహర్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎడ్మ సత్యం